# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన – 1 24-డిసెంబర్, 2014

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్టియన్లకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషి తోటి మనిషికి తోడ్పడాలని, ఇతరులకు సేవ చేయడంలోనే మానవజన్మ పరమార్థం దాగి వుందనేది క్రీస్తు ప్రబోధమని ముఖ్యమంత్రి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రజాసేవా రంగంలో పునరంకితం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పరమత సహనం, మత సామరస్యం పునాదులుగా తెలంగాణ రాష్ట్రం భాసిల్లుతున్నదని, ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు.

సిపిఆర్ఓ టు సిఎం